మీ గళం.. మా కలం...
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక
రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :310 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 10-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## రాహుల్ గాంధీ సమక్షంలో సీఎం రేవంత్

# పవర్‌ఫుల్ స్పీచ్



తెలంగాణలో బీజేపీని ఎట్టిపరిస్థితుల్లోనూ అడుగుపెట్టనివ్వబోమని సీఎం రేవంత్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఏఐసీసీ ప్లీనరీ సమావేశం జరుగుతోంది. రెండో రోజు సమావేశంలో ప్రసగించిన సీఎం రేవంత్.. ఏఐసీసీ అగ్రనేతల సమక్షంలో రెచ్చిపోయారు. బీజేపీ, ప్రధాని మోదీపై సంచలన కామెంట్స్ చేశారు. కులాలు, మతాల మధ్య ప్రధాని చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. దేశాన్ని విభజించాలని ప్రధాని మోదీ చూస్తున్నారని విమర్శించారు.తెలంగాణలో కులగణన చేసి తమ అగ్రనేత రాహుల్ గాంధీకి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు చెప్పారు. దేశమంతా కులగణన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే రైతులకు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు. మోడీ, బీజేపీ నేతలు గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని సంచలన కామెంట్స్ చేశారు. గాంధీ విధానాలకు వ్యతిరేకంగా మోదీ పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనివ్వమని అన్నారు. గతంలో బ్రిటీష్ వాళ్లను దేశం నుంచి తరిమి కొట్టినట్లే బీజేపీని సైతం తరిమి కొట్టాలన్నారు. ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయని హాట్ కామెంట్స్ చేశారు. దేశంలోని గాంధేయవాదులంతా ఏకమై బీజేపీ పని పట్టాలన్నారు. బీజేపీ ఈ దేశానికి ప్రమాదకరమని.. ఎంత త్వరగా తరిమిస్తే అంత మంచిదని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.కాగా, రేవంత్ రెడ్డి కామెంట్స్‌పై మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. బీజేపీని అడ్డుకోవటానికి రేవంత్ ఎవరని ప్రశ్నించారు. రేవంత్ సొంత జిల్లాతో పాటుగా.. ఆయన ప్రాతినిథ్యం వహించిన మల్కాజిగిరిలో, ఆయన ఇంఛార్జ్‌గా వ్యవహరించిన చేవేళ్లలో బీజేపీలు ఎంపీలు గెలుపొందినట్లు గుర్తు చేశారు. కామారెడ్డిలో రేవంత్, మాజీ సీఎం కేసీఆర్‌లను బీజేపీ ఓడించిందన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డే కాంగ్రెస్ చివరి ముఖ్యమంత్రి అన్నారు. తమ పార్టీ ఇప్పటికే తెలంగాణలో అడుగు పెట్టిందని.. రేవంత్ అడ్డుకునేది ఏం లేదని ఎంపీ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు.

## రేవంత్ రెడ్డికి ఏపీ మంత్రి కౌంటర్లు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏపీ మంత్రి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు గట్టిగా రిప్లై ఇచ్చారు ఏపీ మంత్రి, బీజేపీ నేత సత్యకుమార్. ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి విశ్వనాయకుడు అయిన ప్రధాని నరేంద్ర మోదీని గాడ్సేతో పోల్చడం, తన చేతకానితనాన్ని కప్పి పుచ్చుకోవడం కోసమేనని సత్యకుమార్ విమర్శించరు. తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసమే రేవంత్ రెడ్డి తాపత్రయమని సెటైర్లు వేశారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసి, వార్తలలో నిలిచి, ప్రజల దృష్టిని తన వైఫల్యాల నుంచి మరల్చడం తెలంగాణ సీఎంకు అలవాటేనంటూ సత్యకుమార్ ఆరోపించారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన పదవీకాలాన్ని పెంచుకోవడం కోసం స్థాయికి మించి విమర్శలు చేయడం పొరపాటని సత్యకుమార్ సూచించారు. బీజేపీని అడ్డుకోవడం, నెహ్రూ, ఇందిర, సోనియా, రాహుల్, వారి కుటుంబం వల్లే కాలేదన్న సత్యకుమార్.. రేవంత్ రెడ్డి లాంటి వారి వల్ల ఏమవుతుందంటూ ట్వీట్ చేశారు. మరోవైపు ప్రధాని మోదీపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ నేతలు ఇప్పటికే కౌంటర్లు ఇస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ బీజేపీకి చెందిన సత్యకుమార్ కూడా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు.

## తెలంగాణకు కొత్త DGP..?



తెలంగాణకు త్వరలో కొత్త పోలీస్ బాస్ రానున్నారు. రెగ్యులర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నియామకం కోసం ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఒక ప్యానెల్ లిస్ట్‌ను సిద్ధం చేస్తోంది. ఈ లిస్ట్‌ను యూపీఎస్సీకి పంపనుంది. డీజీపీల నియామకంపై సుప్రీంకోర్టు గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే కొన్ని రాష్ట్రాలు వాటిని అమలు చేయలేదు. దీంతో ఆ రాష్ట్రాలపై కోర్టు ధిక్కరణ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం డీజీపీ పదవి కోసం ప్యానెల్ లిస్ట్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది.ప్రస్తుత యాక్టింగ్ డీజీపీగా జితేందర్ వ్యవహరిస్తున్నారు. అయితే కొత్త డీజీపీ నియామకంలో సీనియారిటీకి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మొత్తం నలుగురు సీనియర్ అధికారులు రేసులో ఉన్నారు. రవి గుప్తా, సీవీ ఆనంద్, బి. శివధర్ రెడ్డి, సౌమ్య మిశ్రా పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుత యాక్టింగ్ డీజీపీ జితేందర్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. అయితే ఆయనకు ఇంకా ఐదు నెలల సర్వీస్

2లో

## మాజీ గవర్నర్ తమిళిసై ఇంట విషాదం.

తెలంగాణ మాజీ గవర్నర్, తమిళనాడు బీజేపీ కీలక నేత తమిళిసై సౌందరరాజన్ ఇంట్లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆమె తండ్రి శ్రీ కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. ఇవాళ ఉదయం కన్నుమూశారు. తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా అనంతన్ గుర్తింపు పొందారు. 2021లో తమిళిసై తల్లి మరణించగా.. తాజాగా ఆమె తండ్రి కూడా మరణించారు. తండ్రి మృతితో తమిళిసై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. మృతదేహం ముందు కన్నీటి పర్యంతం అయ్యారు. తన తండ్రిని తట్టి లేపుతూ బోరున ఏడ్చారు. ఈ విషాద ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో బీజేపీ శ్రేణులు, కాంగ్రెస్ నేతలు ఆయన మృతికి సంతాపం తెలుపుతున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్ సహా,

2లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక కామెంట్స్



కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) గురించి చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. %ూ×% అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని.. దీని వల్ల రాష్ట్రానికి ప్రమాదం వాటిల్లుతుందని ఆమె ఆరోపించారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత విమర్శించారు. కులగణనను తప్పుదోవ పట్టించి బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కలిసి వచ్చేందుకు తాము సిద్ధమని ఆమె ప్రకటించారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని ఆమె ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా.. ఇప్పటికీ వివరాలు వెల్లడించలేదని ఆమె విమర్శించారు. బీసీ కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసిందని కవిత గుర్తు చేశారు. కాబట్టి ఆ పార్టీపై ఒత్తిడి తేవాలని ఆమె సూచించారు. కేంద్రంపై

2లో

## అమెరికాకు చైనా బిగ్ షాక్..

ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగించిన అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. బుధవారం(ఏప్రిల్ 9) నుంచి భారత్, చైనాపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు అమల్లోకి వచ్చాయి. అమెరికా దేశ వాణిజ్య లోటును తగ్గించడం, అమెరికన్ పరిశ్రమలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఏకంగా

2లో



## మహిళల రక్షణ కోసం కీలక నిర్ణయం..

గత నెల 22న ఓ యువతిపై ఎంఎంటీఎస్ ట్రైన్‌లో గుర్తు తెలియని యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో యువతి రన్నింగ్ ట్రైన్ నుంచి దూకి తీవ్రంగా గాయపడింది. దీంతో ఎంఎంటీఎస్ ట్రైన్లలో మహిళల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎంఎంటీఎస్ ట్రైన్లలో సీసీ కెమెరాలపై రైల్వే పోలీసులు కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్ నగరంలోని నాలుగైదు ఎంఎంటీఎస్ ట్రైన్లలోనే సీసీ కెమెరాలు ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మహిళల భద్రత కోసం త్వరలో అన్ని ఎంఎంటీఎస్ రైళ్లలోని మహిళా బోగీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. అలాగే ఎంఎంటీఎస్ స్టేషన్లలో కూడా కెమెరాల ఏర్పాటుపై దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రైల్వే పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.



కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి రెండు రోజుల పర్యటన నిమిత్తం ఛత్తీస్‌గఢ్‌కు బయలుదేరారు. మార్చి 10 నుంచి 11 వరకు ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తారు. అక్కడ ప్రపంచంలోని 2వ అతిపెద్ద బొగ్గు గని సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (%ాజుజూ%) పరిధిలోని గెవ్రాలో కార్యకలాపాలను సమీక్షిస్తారు. ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మైలురాళ్లను

2లో

## మాజీ గవర్నర్ తమిళిసై ఇంట విషాదం.

పలువురు ప్రముఖులు తమిళిసై నివాసానికి చేరకొని కుమారి అనంతన్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.అనంతన్ మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. 'తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ గారి తండ్రి, తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త శ్రీ కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) గారి మరణం దిగ్భ్రాంతి కలిగించింది. మహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం. కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళిసై గారికి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేస్తున్నా. అనంతన్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా.' అని సీఎం రేవంత్ ట్వీట్ చేశారు.

## తెలంగాణకు కొత్త DGP..?

మాత్రమే ఉంది.రవి గుప్తా ప్రస్తుతం హెూం స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి కాగా.. గతంలో 2023 డిసెంబర్ నుండి 2024 జులై వరకు డీజీపీగా పనిచేశారు. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్న శివధర్ రెడ్డి 1994 బ్యాచ్ అధికారి. ఆయన వచ్చే ఏడాది డిసెంబర్‌లో రిటైర్ కానున్నారు. సీవీ ఆనంద్ 1991 బ్యాచ్‌కు చెందిన అధికారి కాగా.. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్నారు. సీవీ ఆనంద్ 2027 డిసెంబర్‌లో రిటైర్ కానున్నారు. ఈ ఇద్దరి పేర్లను కూడా ప్రభుత్వం ప్యానెల్ లిస్ట్‌లో చేర్చనున్నట్లు తెలుస్తోంది. సౌమ్య మిశ్రా, శిఖా గోయల్‌తో పాటు ఏడీజీలు మహేశ్ మురళీధర్ భగవత్, సజ్జనార్, స్టీఫెన్ రవీంద్ర పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

## అమెరికాకు చైనా బిగ్ షాక్..

180 దేశాలపై సుంకాలు విధించారు ట్రంప్. ఇక అనుకున్న దానికంటే భారత్‌పై ఎక్కువగానే సుంకాల మోత మోగించారు.ఈ నేపథ్యంలోనే అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరింది. తన హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 104 శాతానికి చేరాయి. బుధవారం(ఏప్రిల్ 9) నుంచి అమలులోకి రానున్నాయి. ఇటీవల చైనా కూడా అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం అదనపు సుంకం విధించింది. దీంతో ట్రంప్.. ఏప్రిల్ 8లోగా చైనా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. ఇచ్చిన గడువులోగా చైనా స్పందించకపోవడంతో తాను చెప్పినట్లుగానే అదనంగా మరో 50 శాతం సుంకాలు పెంచుతున్నట్లు అమెరికా ప్రకటించింది. చైనా టారిఫ్‌పై ట్రంప్ మాట్లాడుతూ ఇవన్నీ శాశ్వత సుంకాలన్నారు. తగ్గించే చర్చలు జరుపుతామన్నారు అమెరికా అధ్యక్షుడు. టారిఫ్‌లపై మొండి వైఖరి లేదన్నారు.మరోవైపు డొనాల్డ్ ట్రంప్ విధించిన 104 శాతం సుంకాలకు ప్రతిగా చైనా కూడా అమెరికా వస్తువులన్నింటిపై 84 శాతం అదనపు సుంకాలను విధించింది. ఏప్రిల్ 10 నుండి అమెరికా నుండి వచ్చే వస్తువులపై ఈ అదనపు సుంకాలు విధించడం జరుగుతుందని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ చెప్పిందని వార్తా సంస్థ రాయిటర్స్ పేర్కొంది. గతంలో ప్రకటించిన 34 శాతం నుండి బీజింగ్ ప్రతీకార సుంకం రేటు పెంచింది. చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ 12 అమెరికన్ సంస్థలను దాని ఎగుమతి నియంత్రణ జాబితాలో చేర్చినట్లు ప్రకటించింది. అదే సమయంలో 6 అమెరికన్ సంస్థలను దాని విశ్వసనీయ సంస్థ జాబితాలో చేర్చింది.ఈ ప్రకటన వెలువడిన వెంటనే, అమెరికా స్టాక్ ఇండెక్స్ ఫ్యూచర్స్ కూడా భారీగా పతనమైనట్లు సమాచారం. ట్రంప్ చైనాపై 104 శాతం సుంకాలను విధించిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది. అదనపు సుంకాలు ఏప్రిల్ 9 బుధవారం నుండి వసూలు చేయడం జరుగుతుందని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ తెలిపారు. తన పరస్పర సుంకాలకు చైనా ప్రతీకార చర్యగా ట్రంప్ ఈ చర్య తీసుకున్నారు. మంగళవారం అధ్యక్షుడు 100 శాతానికి మించి సుంకాలను అమలు చేయడానికి ముందు చైనా నుండి ప్రతిస్పందన కోసం ఎదురు చూస్తున్నానని చెప్పారు.చైనా, అమెరికా మధ్య ఈ సుంకాల యుద్ధం ఇప్పుడు మరింత తీవ్రమైంది. రెండు దేశాలు ఒకదానికొకటి "టైట్-ఫర్-టాట్" విధానాన్ని అవలంబిస్తున్నాయి, ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతోంది.ఇక ఇవాళ్టి నుంచి భారత్ నుండి అమెరికాకు ఎగుమతయ్యే వస్తువులపై 26 శాతం ఎగుమతి సుంకాలు అమలులోకి రానున్నాయి. ప్రస్తుతం అమెరికా ఉత్పత్తులపై 52 శాతం వరకు సుంకాలు విధిస్తోంది భారత్. దీంతో 26 శాతం రేటుతో రెసిప్రొకల్ టారిఫ్‌ను విధించారు ట్రంప్.. ప్రస్తుతం అమెరికాతో వాణిజ్య ఒప్పంద చర్చలు జరుపుతుంది విదేశాంగ శాఖ. ఇవి ఈ ఏడాది చివరికి ఫలప్రదం అయ్యే అవకాశముంది. ట్రంప్ టారిఫ్‌లు భారత ఎగుమతులపై కొంత ప్రభావం చూపినప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థపై పెద్దగా నష్టం ఉండకపోవచ్చని భావిస్తున్నారు నిపుణులు.

## విక్రమ్ రెడ్డి కుటుంబానికి జర్నలిస్టుల ఆత్మీయ పలకరింపు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 9: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వెంపటి మాజీ సర్పంచ్ దాయం విక్రం రెడ్డి కుటుంబాన్ని బుధవారం తుంగతుర్తి జర్నలిస్టులు ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పూసపల్లి యాదగిరి, ఎండి నజీర్, శేరి సూర్య ప్రకాష్, బింగి వెంకటేశ్వర్లు, గోపగాని లింగమూర్తి, ఓరుగంటి శ్రీనివాస్, కొండగడుపుల ఎల్లయ్య, అండెం సైదులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక కామెంట్స్

ఒత్తిడి తీసుకురావడంలో తాము కూడా కలిసి వస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షలు చేద్దామని అన్నారు.ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని కాంగ్రెస్ శ్రేణులు ఊదరగొట్టాయని.. కానీ ధర్నాకు ఆయన రాలేదని కవిత ఎద్దేవా చేశారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడారని కవిత విమర్శించారు. ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో మాట్లాడాలని హితవు పలికారు. ఏప్రిల్ 11లోగా రాష్ట్రంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయాలని కవిత డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ఛత్తీస్‌గఢ్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

సాధించడంలో కీలకపాత్ర పోషించిన గని కార్మికులతో సహా మైనింగ్ పర్యావరణ వ్యవస్థలోని వాటాదారులతో కేంద్ర మంత్రి సమావేశమవుతారు. ఈ చారిత్రాత్మక మైలురాయిని సాధించడంలో కోల్ మైనింగ్ కుటుంబం చేసిన కృషిని ఆయన ప్రశంసిస్తారు. పరిశ్రమల వాటాదారులతో పాటు, మైనింగ్ రంగానికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి చర్చిస్తారు. రెండు రోజుల పర్యటలో భాగంగా ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భేటీ అవుతారు.భారత ప్రభుత్వానికి చెందిన కోల్ ఇండియా లిమిటెడ్ (%జ×ూ%) అనుబంధ సంస్థ అయిన సౌత్ ఈస్టర్న్ కోల్ ఇండియా లిమిటెడ్ (%ూజుజూ%) మెగా ప్రాజెక్ట్ గెవ్రా గని త్వరలో ప్రపంచంలోనే అతిపెద్ద ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిగా మారనుంది. ఇది ఏటా ఒక బిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడానికి పర్యావరణ అనుమతి పొందింది. దీని తరువాత, %ూజుజూ% యాజమాన్యం గని విస్తరణకు వేగంగా కృషి చేస్తోంది. తాజాగా ఒక బిలియన్ టన్నుల ఉత్పత్తితో కొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుతం, ప్రపంచంలోనే అతిపెద్ద ఓపెన్ కాస్ట్ బొగ్గు గని యునైటెడ్ స్టేట్స్‌కు చెందిన బ్లాక్ థండర్ మైండ్ నిలిచింది. కానీ ఇప్పుడు త్వరలో ఈ గని ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు గని అనే అర్హతను కోల్పోతుంది. ఈ రికార్డు కోర్బా జిల్లాలో ఉన్న గెవ్రా కోల్ మైన్స్ పేరు మీద నమోదు చేసుకోనుంది.1981 లో గెవ్రా గని నుండి మొదటిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభమైంది. గత 43 సంవత్సరాలుగా దేశ ఇంధన అవసరాలను తీరుస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో గెవ్రా 50 మిలియన్ టన్నులకు పైగా బొగ్గును తవ్వడం ద్వారా దేశంలోనే అతిపెద్ద బొగ్గు గనిగా అవతరించింది. 2023-24 సంవత్సరంలో 59 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తితో, ఇది ఇప్పుడు ప్రపంచంలోని రెండవ అతిపెద్ద బొగ్గు గనుల జాబితాలో చేర్చింది. ప్రపంచంలోని అత్యంత ఆధునిక యంత్రాలను ఉపయోగించి గెవ్రాలో బొగ్గు తవ్వకం జరుగుతోంది.

## ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లపై పోలీసుల అవగాహన కార్యక్రమం

- **యువత బెట్టింగులు, అసాంఘిక కార్యక్రమాలకు బానిసలవ్వద్దు**
- **సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి**

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 9: ఆన్‌లైన్ బెట్టింగ్ పాల్పడుతూ డబ్బులు పోగొట్టుకుంటున్నారని, ఆన్‌లైన్ బెట్టింగ్లకు, అసాంఘిక కార్యక్రమాలకు యువత బానిసలు కావద్దని పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినూత్న ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో రామాలయం సెంటర్ లో ఆటో డ్రైవర్ల తో పాటు గ్రామస్తులకు, యువకులకు సైబర్ నేరాలు బెట్టింగ్ ల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట డిఎస్పి పార్థసారథి మాట్లాడుతూ... యువత బెట్టింగు లు, ఆన్లైన్ యాప్ ల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఫేస్‌బుక్, ఇనిస్టాగ్రామ్




వంటి సామాజిక మధ్యమంలో వస్తున్నవ వాటిని నమ్మొద్దన్నారు. చాలామంది బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకొని ప్రాణాలను తీసుకుంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం చే రోడ్డు భద్రత, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు బెట్టింగ్ యాప్ లపై కళాకారుల ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది,వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి



సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి :(నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) తిరుమలగిరి మండల కేంద్రంలో మతోన్మాద బీజేపీ శక్తిని వెంటనే గద్దె దించాలి : సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఎల్లంల యాదగిరి. సిపిఐ జాతీయ కమిటీ పిలుపుమేరకు తిరుమలగిరి మండల చౌరస్తాలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి నాయకత్వంలో ఉన్న ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు,అధిక ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. ప్రస్తుతం గ్యాస్ మీద అదనంగా 50 రూపాయలు ధర పెంచిందని, అలాగే గ్యాస్,డీజిల్ ధరలు కూడా పెంచిందని తక్షణమే వాటి తగ్గించాలని అన్నారు. మోడీ ప్రభుత్వం పేదలపై ధరలు పెంచి కార్పొరేట్లకు ప్రభుత్వ ఆస్తులను కట్టబెడుతుందని అన్నారు. పెంచిన ధరలు దించే వరకు సిపిఐ పార్టీ నాయకత్వం ప్రభుత్వం పై పోరాటలు చేస్తామన్నారు. ఈ పోరాటంలో పేద మధ్యతరగతి ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొట్టి దేశంలో శాంతి భద్రతలకు భంగము వాటిల్లే విధంగా చేస్తుందని అన్నారు. ఎదుర కాల్పుల పేరుతో బూటకపు ఎన్కౌంటరలను చేస్తుందని ఖండించారు. ప్రశ్నించే గొంతులను కోస్తుందని ,మార్చి 30 వ తారీకు వరకు ప్రజల కోసం,వారి హక్కుల కోసం పోరాడె మావోయిస్టులను అంతం చేస్తామని, విప్లవకారులేని భారత దేశంగా చేస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శబ్దము చేస్తున్నారని అన్నారు. ఇలాంటి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటాలు చేయాలని ఈ పోరాటంలో ప్రజలంతా కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిపీరాల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి ఇక్బాల్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు సట్టు నరసయ్య, కనుక అశోక్, ఎల్లంల సైదులు, ఎల్లంల కొమరయ్య,కుదురుపాక ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొమరగాని శంకర్ గౌడ్ కు నివాళులర్పించిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి ఖాజాగూడకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమరగాని శంకర్ గౌడ్ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ బుధవారం శంకర్ గౌడ్ ఖాజాగూడలోని నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. శంకర్ గౌడ్ కుటుంబసభ్యులను పరామర్శించారు.



# నిరుపేద వధువు కు పుస్తె, మట్టెలు, అందజేత

## సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 9:భావి తరాలకు మన సనాతన ధర్మం తెలియపరచడం తో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్ట్ సేవలందిస్తుందని ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని సదాచార్ సేవా మందిర్ లో తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన తల్లి, తండ్రుల ను కోల్పోయిన నిరుపేద వధువుపోల్దాసు రేణుక వైష్ణవి వివాహం నిమిత్తం మిర్యాల శివకుమార్ కవిత దంపతుల ఆర్థిక సహకారం తో అందించారు, ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త, విజయలక్ష్మి దంపతులు వధువు కు నూతన వస్త్రాలు అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త మాట్లాడుతూ శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ ఆశీర్వాదం తో, సాయి ఈశ్వర్ హైదరాబాద్ వారి అధ్యక్షతన సదాచార్ ట్రస్ట్ ప్రారంభించి ఇప్పటి వరకు తెలంగాణా లో 94 మందికి ఆర్థికంగా వెనుకబడిన నిరు పేద వధువు లకు పుస్తె, మట్టెలు, నూతన వస్త్రాలు అందించినట్లు తెలిపారు.అందులో ఒక్క సూర్యాపేట పట్టణం లోనే 64 మంది నిరు పేద వధువు లకు అంద జేసినట్లు తెలిపారు ఆర్థికంగా వెనుక బడిన హిందూ మతం లోని నిరుపేద కుటుంబాలకు చెందిన వారు వధువు పెళ్లి పత్రిక, ఆధార్ కార్డు , తెల్ల రేషన్ కార్డు తో ముందుగా సంప్రదించాలని తెలిపారు, ఎవరైనా దాతలు సహకారం చేయాలనుకుంటే పుస్తె, మట్టెలు చేపించి ఇచ్చినట్లయితే స్వయంగా మీ చేతుల మీదుగా వధువుకు అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు మిర్యాల శివకుమార్, కవిత, ఈగా విజయలక్ష్మి, హనుమాండ్ల పుష్ప, ఇమ్మడి పద్మ, కళ్యాణి,గుండా మణి కుమార్, పోల్దాసు మహేష్ పాల్గొన్నారు.

# వరదనీటి కాల్వ నిర్మాణ పనులు పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వరద నీటి కాల్వ నిర్మాణ పనులను పరిసర ప్రాంత కాలనీల వారి విజ్ఞప్తి మేరకు మార్పు చేర్పుల కోసం ఎస్ఎన్డిపి అధికారులు, కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వరద నీటి కాల్వ నిర్మాణ పనులను, పరిసర ప్రాంత కాలనీల వారి విజ్ఞప్తి మేరకు మార్పు చేర్పుకు ఎస్ఎన్ డి పి అధికారులు, కాలనీ వాసులతో కలసి పరిశీలించి, సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, వీడియ కాలనీ ఎఫ్సిఐ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు వరద నీటి కాలువ నిర్మాణ పనులలో కొన్ని మార్పు చేర్పులను చేసే విధంగా సంబంధిత అధికారులు కాలనీవాసులతో కలసి చర్చించడం జరిగిందని, ఈ సమస్యను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి సమస్యపై చర్చించి త్వరలోనే పనులను పున ప్రారంభించి పూర్తిచేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు ఉ మాకిషన్, మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, కప్పెర రమేష్, కాలనీ వాసులు రవీందర్ రెడ్డి, జగన్, ఎం వి రావు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ద్వారా వచ్చిన ప్రజాస్వామ్యాన్ని కాపాడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## పానుగంటి నరసింహారెడ్డి




నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 9 ) భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని జై బాపు జై భీమ్ జై స%శీ%విధాన్ మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని లక్ష్మాపురం, శాంతినగర్ గ్రామాలలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి అధ్యక్షతన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికే దిక్సూచిగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగా బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలంతో పనిచేస్తున్నాయని,

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈదుల రమేష్,జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కొండ మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి నాతి వెంకన్న , నాగుల్ మీరా మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సైదులు, మైనార్టీ ఉ పాధ్యక్షులు షేక్ జానీ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం, యలమకంటి సోమయ్య, మంగధుడ్ల దశరథ,భయ్యం వెంకన్న, కన్నెబోయిన రమేష్, శాంతినగర్ గ్రామ శాఖ అధ్యక్షులు పొదిల లింగయ్య, లక్ష్మాపురం గ్రామ శాఖ అధ్యక్షులు గండేల ఉపేందర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ వలి, టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలీపాక సాయికుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్, దేవరకొండ కిరణ్,మాల్లెపాక సత్యనారాయణ, పొదిల నరేష్,బండగొర్ల జనార్ధన్, బోయిని లింగమల్లు, కాశి వెంకటేశ్వర్లు, షేక్ అక్బర్ పషా ,షేక్ అక్బర్, షేక్ సలీం, లక్ష్మాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శాగంటి రాజు,అంజయ్య,మల్లేపాక వెంకన్న,వెంకటయ్య,చిప్పలపల్లి శ్రీను,లింగయ్య,తడకమల్ల నాగమల్లు,అంజయ్య,చిప్పలపల్లి అంజయ్య, యాకయ్య,మల్లెపాక ప్రవీణ్, వేణు చిప్పలపల్లి ఉపేందర్, శాంతినగర్ గ్రామ సోషల్ మీడియా సుంకరి సందీప్, జానీ,భాషీర్ , అబ్బులు,కలియ,అక్బర్, సైదులు,దారం రమేష్, పాల్వాయి పరశురాములు, కడియం శ్యామ్, అనంతుల వెంకటయ్య, ఆవుల నరేష్ చిప్పలపల్లి శ్రీకాంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ కుమార్, ఆధ్వర్యంలోఎన్ ఎస్ యు ఐ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు దేశ గాని హరి గోపాల్ దినోత్సవం సీతారాంపురం గ్రామంలో అనాధ వృధా శరణాలయం లోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రతన్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడపోయిన గణేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సృజన కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,రసూల్, ఉప్పునూతల సురేష్, ఇటుకల మహేష్, జిలకర కిషన్ ,చింత ఉపేందర్,చింత మధు,చింత కృష్ణ,చింత ఉమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 55వ ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 9:

ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భవించి 54 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 55వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా గాంధీభవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొండగడుపుల ప్రవీణ్ కుమార్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మొదట విద్యార్థుల సమస్యలే పరిష్కారంగా ఏజెండాగా పెట్టుకొని పని చేస్తున్న కార్యకర్తలకు, విద్యార్థులకు మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఎన్ ఎస్ యు ఐ సైనికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ చారిత్రాత్మక రోజున, విద్య, సమానత్వం మరియు ప్రజాస్వామ్య ఆదర్శాల ద్వారా విద్యార్థులను శక్తివంతంగా చేయడానికి దివంగత శ్రీమతి ఇందిరా గాంధీ దృష్టి నుండి పుట్టిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (%చీూఖ×%) స్థాపనను మేము జరుపుకుంటున్న%శీ%దుకు మాకు ఎంతో ఆనందం గా ఉంది అన్నారు.అలాగే అందరికీ నాణ్యమైన విద్య కోసం ఎల్లప్పుడు పోరాడుతూ భారతదేశ విద్యార్థుల గొంతుగా ఎన్ ఎస్ యు ఐ నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 9: రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం బుధవారం మండల పరిధిలోని బంద రామారం, వెలుగుపల్లి, మంచతండా, అన్నారం, కొత్తగూడెం, గుడి తండ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల పంట రుణాలను మాఫీ చేసిందన్నారు. పెట్టుబడి కోసం రైతు భరోసా అందించడంతోపాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు తాలు, మట్టి లేకుండా వడ్లు ఆరబెట్టుకొని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే ఏ గ్రేట్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర పొందాలని సూచించారు. ఎండలు అధికంగా ఉన్న దృష్ట్యా రైతుల సౌకర్యార్థం ఐకెపి నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడేమ్ శ్రీలత, డైరెక్టర్ బిక్షం రెడ్డి, తహసిల్దార్ దయానంద్, ఏపిఎం కొమ్ము రాంబాబు, ఆర్ఐ రవీందర్ రెడ్డి, సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సీసీ రామయ్య, సిఎఫ్ నర్సింగ్ రావు, మడ్డి కృష్ణమూర్తి,జై భీమ్ జై బాపు మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, కొండ రాజు, పెద్దబోయిన అజయ్, ప్రవీణ్ రెడ్డి,కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మిట్టగడుపుల అనూక్,గుండగాని సుధాకర్, పోడేటి యాదగిరి,ఆయా గ్రామాల ఏవోలు, సంఘ బంధం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





NH paper 10-04-25 (4).pmd 3 4/10/2025, 12:41 AM

## రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నాగారం,నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 9) మండల పరిధిలోని లక్ష్మాపురం ఎక్స్ రోడ్ వద్ద రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆర్ఐ ఎండీ. అల్లావుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందుకోవాలని అన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రంలో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయిరాజ్ చంద్రశేఖర్ కుంభం లింగయ్య డైరెక్టర్ పులుసు వెంకన్న సీఈవో మల్లేష్ యాదగిరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




నాగారం నమస్తే హైదరాబాద్ :(ఏప్రిల్ 09) నాగారం మండల%శీ% ఈటూరు గ్రామంలో ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ధాన్య%శీ% కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ధాన్యాన్ని శుభ్రంగా తాలు లేకుండా చేసి 17% తేమ ఉండేటట్లుగా చేసుకొని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని, ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయలు బోనసు ప్రతి రైతు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సీఈవో విజయ్ కృష్ణారెడ్డి డైరెక్టర్లు గుంటకండ్ల అశోక్ రెడ్డి రావుల సత్తయ్య పంది ఐలయ్య లావుడ్యా రంజాన్ నాయక్ లోడే ఐలయ్య బానోత్ కృష్ణ శివ జంపాల రవీందర్ పేరాల యాదగిరి నాతి వెంకన్న సెంటర్ ఇంచార్జ్ మహేష్ నాగార్జున రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో తప్పనిసరిగా అందజేయాలి - ఎంపీడీవో కే మారయ్య

నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 9 ) రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో తప్పనిసరిగా అందజేయాలని ఎంపీడీవో కే మారయ్య అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులు ఆన్లైన్లో నమోదు చేసుకున్న వివరాలతో పాటు జిరాక్స్ కాపీలను జత చేసి ఇవ్వాలని తెలియచేశారు.ఆన్లైన్లో నమోదు చేసుకొని దరఖాస్తులు ఇవ్వనివారు వెంటనే కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు 1127 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని మండల పరిషత్ కార్యాలయంలో 563 దరఖాస్తులు సమర్పించారని ఇంకా 564 దరఖాస్తులు ఆఫీసులో సబ్మిట్ చేయాలని అన్నారు.ఈనెల 14 వరకు చివరి రోజు కావున లబ్ధిదారులు గడువు తేదీలోపు ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట సూపర్డెంట్ ముత్తయ్య, జూనియర్ అసిస్టెంట్లు వెంకన్న, అక్తర్,జానీ మియా కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- ప్రజా ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యత
- ఐకెపి, పిఎసిఎస్ సెంటర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు పిసిసి సభ్యులు గుడిపాటి నర్సయ్య





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 9: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో విద్యా, వైద్యంతో పాటు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం మండల పరిధిలోని బండ రామారం, మంచ తండా, అన్నారం, వెలుగుపల్లి,కొత్తగూడెం, గుడి తండా గ్రామాల్లో ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో వేల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాళ్లు గుట్టలకు కూడా కోట్ల రూపాయలను రైతుబంధు పేరా ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత గత ప్రభుత్వానిదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనలో వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక నిబంధనలు రూపొందించడం జరిగిందని సాగు చేసే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉంటాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తాలు, మట్టి పెల్లలు లేకుండా వడ్లు ఆరబెట్టుకుని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే ఏ గ్రేడ్ రకం రూ. 2,320 మద్దతు ధర పొందాలని సూచించారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాకు అదనంగా రూ. 500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడేమ్ శ్రీలత, డైరెక్టర్ బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,తహసిల్దార్ దయానంద్, ఏపిఎం కొమ్ము రాంబాబు, ఆర్ఐ రవీందర్ రెడ్డి, సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సీసీ రామయ్య, సిఎఫ్ నర్సింగ్ రావు,,మడ్డి కృష్ణమూర్తి,జై భీమ్ జై బాపు మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, కొండ రాజు, పెద్దబోయిన అజయ్, ప్రవీణ్ రెడ్డి,కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మిట్టగడుపుల అనూక్,గుండగాని సుధాకర్, పోడేటి యాదగిరి,ఆయా గ్రామాల ఏవోలు, సంఘ బంధం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో తప్పనిసరిగా అందజేయాలి - ఎంపీడీవో కే మారయ్య

### రాజీవ్ యువ వికాసం దరఖాతుంగతుర్తి లో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 9: తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మరియు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవల్లి వెంకటస్వామి ఆదేశాల మేరకు బుధవారం ఎన్ ఎస్ యుఐ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొండగడుపుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంచుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం ముందు ఉంటుందని అదేవిధంగా విద్యార్థుల జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలంటే విద్యార్థి సంఘాలను ప్రోత్సహించాలని అన్నారు. మొదట విద్యార్థుల సమస్యల పరిష్కారంగా ఎజెండాగా పెట్టుకొని పనిచేస్తున్న ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలకు విద్యార్థులకు మరియు ఎన్ ఎస్ యు ఐ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క సైనికునికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ చారిత్రాత్మక రోజున విద్యా సమానత్వం మరియు ప్రజాస్వామ్య ఆదర్శాల ద్వారా విద్యార్థులను శక్తివంతంగా తయారు చేయడానికి దివంగత శ్రీమతి ఇంద్ర గాంధీ దృష్టి నుండి పుట్టిన ఈ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా స్థాపనను జరుపుకుంటున్న అందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య కోసం ఎం ఎస్ యు ఐ ఎల్లప్పుడూ పోరాడుతూ భారతదేశ విద్యార్థులకు గొంతు గా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ఉమేష్, అజయ్, ప్రదీప్ ,మహేష్, సంజయ్, తప్పెట్ల దినేష్, యాకన్న, నవీన్ , కొండగడుపుల ముఖేష్, పోలేపాక భరత్ తదితరులు పాల్గొన్నారుస్తులను మండల పరిషత్ కార్యాలయంలో తప్పనిసరిగా అందజేయాలని ఎంపీడీవో కే మారయ్య అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులు ఆన్లైన్లో నమోదు చేసుకున్న వివరాలతో పాటు జిరాక్స్ కాపీలను జత చేసి ఇవ్వాలని తెలియచేశారు.ఆన్లైన్లో నమోదు చేసుకొని దరఖాస్తులు ఇవ్వనివారు వెంటనే కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు 1127 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని మండల పరిషత్ కార్యాలయంలో 563 దరఖాస్తులు సమర్పించారని ఇంకా 564 దరఖాస్తులు ఆఫీసులో సబ్మిట్ చేయాలని అన్నారు.ఈనెల 14 వరకు చివరి రోజు కావున లబ్ధిదారులు గడువు తేదీలోపు ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట సూపర్డెంట్ ముత్తయ్య, జూనియర్ అసిస్టెంట్లు వెంకన్న, అక్తర్,జానీ మియా కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## అమిత్‌షా, జైశంకర్, అజిత్ దోవల్ అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ: ముంబై ఉగ్రదాడుల (2008 నవంబర్) నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి ముంబైకి ప్రత్యేక విమానంలో భారత్‌కు తీసుకువస్తున్నారు. తహవూర్‌కు అమెరికాలో ఉండేందుకు చట్టపరమైన అవకాశాలన్నీ ముగియడంతో భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమం అయింది. ఆయనను అప్పగించేందుకు లీగల్ ఫార్మాలిటీస్ కూడా అమెరికాలో పూర్తి కావడంతో భారత బహుళ ఏజెన్సీ టీమ్‌లు అమెరికాకు వెళ్లాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హెూం మంత్రి కార్యాలయంలో అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశం బుధవారం సాయంత్రం జరిగింది. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా , విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ జాతీయ భద్రతా వ్యవహారాల సలహాదారు అజిత్ దోవల్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. తహవూర్ రానుండటంతో భద్రతా ఏర్పాట్లపై ఈ సమావేశంలో వీరు చర్చించారు. కాగా, తహవూర్‌ను తీసుకుని ప్రత్యేక విమానం అమెరికాలో బయలుదేరిందని, గురువారం మధ్యాహ్నం కల్లా ఢిల్లీ చేరుకుంటుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. తహవూర్ ఢిల్లీకి చేరుగానే లీగల్ ఫార్మాలిటీస్ పూర్తి చేసి ఎన్ఐఏ కస్టడీలోకి తీసుకుటుందని తెలుస్తోంది. తహవూర్ రాక నేపథ్యంలో ఢిల్లీ, ముంబైలోని రెండు జైళ్లలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# స్వయం ఉపాధితో మహిళల ఆర్థికాభివృద్ధి

- మహిళల ఆర్థిక చేయూతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు
- కార్పొరేటర్ సోదా కిరణ్





నమస్తే హైదరాబాద్ : :మహిళల ఆర్థిక చేయూతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని 53వ డివిజన్ కార్పొరేటర్ సోదా కిరణ్ అన్నారు. బుధవారం హన్మకొండలోని 53వ డివిజన్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోని సమ్మయ్య నగర్ కమ్యూనిటీ హాల్ లో మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వారి సహకారంతో సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సోదా కిరణ్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని కొన్నిసార్లు చదువుకున్న మహిళలకు కూడా ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వలన స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుంటున్నారని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవడానికి ఇటువంటి మగ్గం శిక్షణ కార్యక్రమం అనేది వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ శిక్షణ ద్వారా అనేక లాభాలు ఉన్నాయని శిక్షణ పొందిన మహిళలు భవిష్యత్తులో బోటిక్ సెంటర్ గాని టైలరింగ్ సెంటర్స్ గానీ ఏర్పాటు చేసుకొని వారి స్వయం అభివృద్ధి కొరకు,ఆర్థికంగా నిలబడడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి చొరవ చూపిన ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థను వారు అభినందించారు.

హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి కే జయంతి మాట్లాడుతూ సమాజంలో మహిళా సాధికారత సాధించడానికి ఆర్థిక,ఉద్యోగ రాజకీయ రంగాలతో పాటు వ్యాపార మార్గాలను కూడా మహిళలు ఎంచుకోవాలని దాని ద్వారా ఆర్థికంగా సుస్థిరత ఏర్పడుతుందని తెలిపారు.అంతేకాకుండా మహిళలు వారి ఆరోగ్యం,పిల్లల ఆరోగ్య సంరక్షణ పైన కూడా శ్రద్ధ వహించి మహిళా స్త్రీ శిశు సంక్షేమ ద్వారా శాఖ ద్వారా అందించు సేవలను పొందాలని సూచించారు. హన్మకొండ జిల్లా వయోవృద్ధుల ట్రిబ్యునల్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో మహిళ ఆర్థికంగా నిలదిక్కుకోవడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఒక మార్గంగా ఉంటుందని అంతేకాకుండా ఈ శిక్షణ అనంతరం వివిధ బ్యాంకుల ద్వారా గాని వివిధ సంస్థల ద్వారా గాని మహిళలు ఆర్థిక సహకారాన్ని పొంది ఒక మహిళ ఎంటర్ప్రెన్షిప్ ను ఏర్పాటు చేసుకోవడానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్,ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్,సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు తీరాల యుగంధర్,నరసింహారావు, మహిళా నాయకులు రజిని,కోమల,శిక్షణ పొందడానికి హాజరైన 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలకు సోదా కిరణ్,జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి చేతుల మీదుగా మగ్గం శిక్షణ సామాగ్రిని అందజేశారు.

## స్థానిక సమస్యలపై ప్రజలతో మమేకమవుతూ అధికార పార్టీపై పోరాటం చేయాలి

**34వ డివిజన్ శివనగర్ లో క్రియాశీల సభ్యులు సమావేశం**

**బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



నమస్తే హైదరాబాద్ : :స్థానిక సమస్యలపై ప్రజలతో మమేకమవుతూ అధికార కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సూచించారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ 34వ డివిజన్ లో మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ అధ్యక్షతన పార్టీ బలోపేతంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పార్టీ క్రియాశీల సభ్యులను ఉద్దేశించి భారతీయ జనతాపార్టీ ఈ 65 సంవత్సరాలలో ఏ విధంగా అభివృద్ధి చెందింది వివరించారు. స్థానికంగా బీజేపీని బలోపేతం చేయడానికి పలు సూచనలు చేశారు. శివనగర్ లోని తాగునీటి సమస్య,పలు అభివృద్ధి పనుల పై, డివిజన్ సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు.ఎన్నికలపరంగా,సంస్థాగతంగా బీజేపీ బలోపేతం,భారత రాజకీయాల్లో బీజేపీ తీసుకొచ్చిన పరివర్తన,నరేంద్ర మోదీ ప్రధానమంత్రి నేతృత్వంలో గత 10 సంవత్సరాలలో వికసిత్ భారత్ దిశగా ప్రయాణం అనే అంశాలపై సుదీర్ఘంగా ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్,బీజేపీ సీనియర్ నాయకులు సుంచు కేషవ్,సిద్దోజ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవెల్లి సునీల్, క్రియాశీలక సభ్యులు,శక్తి కేంద్ర ఇంచార్జులు,వివిధ మోర్చా అధ్యక్షులు,బూత్ అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకం

- పేదల ప్రజల మనసు దోసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పేదల కడుపు నింపేందుకే పకడ్బందీగా సన్న బియ్యం పంపిణీ అమలు
- సన్నాల సాగుకు రైతులకు అత్యధిక ప్రోత్సాహం
- సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి
- సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే కడియం,జిల్లా కలెక్టర్
- ఆత్మీయంగా స్వాగతం పలికిన లబ్ధిదారు కుటుంబం





నమస్తే హైదరాబాద్ : :దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.బుధవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రం ఎస్సీ కాలనీలోని సన్న బియ్యం లబ్దిదారు తాటికొండ యాదమ్మ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ శ్రీమంతులు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని,వినూత్న ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేసి పేద ప్రజల మనసును దోచుకున్నారని వెల్లడించారు.సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు.దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు.ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని,ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుం దని,రైతులు ఈ సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని అన్నారు.సన్న రకం పండించిన వారికి క్వింటాలుకు 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం వల్లనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి,జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తమ ఇంట్లో భోజనం చేసే అవకాశం లభించిందని సన్న బియ్యం లబ్ధిదారు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేద ప్రజల పట్ల ఉన్న ప్రేమ వల్లనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే సిద్ధం చేయండి.. మంత్రి లోకేశ్ ఆదేశం

అమరావతి, ఏప్రిల్ 9: ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్‌న్యూస్ చెప్పారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు ప్రారంభమైనాయి. తాజాగా విద్యాశాఖలో సంస్కరణలు, మెగా డీఎస్సీ, పది, ఇంటర్మీడియట్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పనపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డీఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలన్నారు. పది, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టెన్త్, ఇంటర్ ఫలితాలను ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన 'మనమిత్ర' యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జీఓ-117కు ప్రత్యామ్నాయ జీఓను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే 48 శాతం పుస్తకాల ముద్రణ పూర్తైనట్లు అధికారులు మంత్రికి తెలిపారు. అలాగే టీచర్ల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అమరావతిలో కేంద్రీయ గ్రంథాలయం, శిక్షణ అకాడమీ, మ్యూజియం నిర్మాణాలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవి సెలవులో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లోని టీచర్ల బదిలీలను పూర్తి చేసేందుకు మంత్రి లోకేష్ అనుమతి తెలిపారు.

మొత్తం జూన్ నాటికి విద్యాశాఖలో సంస్కరణలు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చించారు.




NH paper 10-04-25 (4).pmd 5 4/10/2025, 12:41 AM

## పేదింట్లో పెద్ద కొడుకులా సీఎం రేవంత్ రెడ్డి

- పేదలు కలలుగన్న తెలంగాణ ఇదే
- పేదింటి పెద్దవ్వతో కలిసి ప్రభుత్వ సన్నబియ్యం అన్నం రుచి చూసిన ఎమ్మెల్యే,కలెక్టర్
- సన్నబియ్యం పంపిణీ పేదల ఆత్మగౌరవ పథకం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** :పేదింట్లో పెద్ద కొడుకులా సీఎం రేవంత్ రెడ్డిని పేదలు దీవిస్తున్నారని,అన్నదాత సుఖీభవ అంటూ ఆశీర్వదిస్తున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.బుధవారం రాయపర్తి మండలం కొలన్ పల్లి గ్రామంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు వెళ్తు ఒక పేదింటి పెద్దవ్వ ఇంటికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,వరంగల్ కలెక్టర్ సత్య శారద,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్యలు వెళ్లారు. పెద్దవ్వ ప్రభుత్వ సన్నబియ్యంతో వండిన మధ్యాహ్న సహపంక్తి భోజనం చేసి, పెద్దవ్వ అన్నదాత సుఖీభవ అంటూ సీఎంను ఆశీర్వదించారు. పేదింటి పెద్దవ్వ వండిన భోజనం బాగుందని... పేదింటి పెద్ద కొడుకులా సీఎం రేవంత్ రెడ్డిని పేదలు దీవిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.సంక్షేమానికి చిరునామా కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపితమైందని తెలిపారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడుగా మరుపట్ల వేణు



**నమస్తే హైదరాబాద్ :** అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడుగా మరుపట్ల వేణు ఎన్నికయ్యారు.వర్దన్నపేట మండలం బండౌతాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడిగా మరుపట్ల వేణుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటీ ఎన్నికకు సహకరించి నాపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను గ్రామ యువతకి గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు,అంబేద్కర్ ఆశయాలను భావజాలాలను ముందుకు తీసుకెళ్తానని యువత అన్ని రంగాలలో రాణించాలని గ్రామ అభివృద్ధిలో యువత ముందుండి ఐక్యమత్యంతో ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మరుపట్ల సునీల్,ప్రధాన కార్యదర్శి మారపల్లి వంశీ,మరుపట్ల క్రాంతి కుమార్,కన్వీనర్ మరుపట్ల ఏలియా, కార్యదర్శి మరుపట్ల నవీన్,మరుపట్ల అశోక్, ట్రెజరరీ మంద నవీన్ లు నూతన కమిటీలో బాధ్యతలు చేపట్టారని తెలిపారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బీజేపీ

- రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా రాజ్యాంగ పరిరక్షణ యాత్ర
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- ఊరూరా ఉద్యమంలా సాగుతున్న జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ యాత్ర






**నమస్తే హైదరాబాద్ :** గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామిక పాలనను కొనసాగిస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆరోపించారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ లో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరై కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలతో ఆర్టీవో ఆఫీస్ జంక్షన్ నుంచి మామునూరు జంక్షన్ వరకు సుమారు 5 కిలో మీటర్ల మేర రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్నారు.తొలుత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు డప్పు కొట్టి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాలు చేస్తూ నాయకులను,కార్యకర్తలను ఉత్తేజపరిచారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి రాజ్యాంగ పరిరక్షణ యాత్రను కొనసాగించారు.ఈ సందర్భంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ యాత్ర కో ఆర్డినేటర్ రుద్ర ను ఎమ్మెల్యే నాగరాజు శాలువా కప్పి సన్మానించారు.యాత్ర అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ,గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ ఎంతకైన తెగిస్తుందన్నారు.రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో,అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను చేపట్టిందని తెలిపారు.ప్రతి భారత పౌరుడు జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ నినాదంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ను అవమానిస్తూ,రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ, ఆర్ఎస్ఎస్లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అణగదొక్కాలని చూస్తుందన్నారు.కేంద్ర మంత్రి అమిత్ షా, అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారని అన్నారు.రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని,ప్రధానికి పేద ప్రజలకంటే బడా బాబులే ముఖ్యమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లే విధంగా కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జై బాపు, జై భీమ్,జై సంవిదాన్ కోఆర్డినేటర్ రుద్ర,స్థానిక కార్పొరేటర్ ఈదుర్ల అరుణ విక్టర్, ఖిలా వరంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డేపల్లి ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్, కాంటెస్టడ్ కార్పొరేటర్ అభ్యర్థి సింగారపు అరుణ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తూల్ల రవి,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెవ్వ శివరామకృష్ణ,వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్, సీనియర్ నాయకులు మన్నే బాబు రావు,నక్క కొమురెల్లి యాదవ్,రాజు కుమార్, శివకుమార్,కలకోట్ల రవీందర్, భాస్కర్,మన్నే హరీష్,విక్రమ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సింగరపు బాబ్జి,పసునూరి అనిల్,తహీద్,మండల,డివిజన్,గ్రామ స్థాయి నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలకు మౌళిక సదుపాయాలు

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** :ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్రతి పాఠశాలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు.వరి ధాన్యం కొనుగోళ్లు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి గ్రామానికి విచ్చేసిన దేవరకద్ర శాసన సభ్యులు ఎమ్మెల్యే గవినోళ్ల మధు మధుసూదన్ రెడ్డిని పి.ఆర్.టి.యు టి.ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎస్.కల్పన లు మర్యాద పూర్వకంగా కలిసి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 90 మంది విద్యార్థుల సౌకర్యార్థం కూర్చోవడానికి డ్యుయల్ డెస్క్ బెంచీలు మంజూరు చేయాలని కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ విషయంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం అలుపెరగని కృషి చేస్తుందని అన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి ప్రభుత్వ పాఠశాలకు మౌళిక వసతులు కల్పించామన్నారు.తరగతి గదుల మరమ్మతులు, విద్యుదీకరణ,మంచి నీరు,మరుగుదొడ్లు,ఉచిత విద్యుత్ తదితర సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు.రకరకాల పెయింటింగ్ లతో పాఠశాలల రూపు రేఖలు మారుస్తూ ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా విద్యా రంగ అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యత,ప్రోత్సాహంతో ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు నిలయాలుగా మారాయని అన్నారు.లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం డ్యుయల్ డెస్క్ బెంచీలు ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన,ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం అస్రఖాద్రి,ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ,నాగేశ్వర్ రెడ్డి,మురళీధర్,శంకర్, మదన్ మోహన్,సుజాత,కమల్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్ ఇదే.. పూర్తి వివరాలు

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షలో జనరల్ ర్యాంకింగ్ లిస్టు ఆధారంగా అవసరమైన అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు పిలిచింది. 563 పోస్టుల భర్తీ కోసం 563 మంది అభ్యర్థులను ప్రొవిజనల్గా వెరిఫికేషన్కు ఆహ్వానిస్తూ వారి హాల్ టికెట్ల నెంబర్లను టీజీపీఎస్సీ వెబ్ సైట్ లో పొందుపరించింది. ఏప్రిల్ 16, 17, 19,21 తేదీల్లో అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికెషన్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో చేయనున్నారు. సర్టిపికెట్ వెరిఫికేషన్ కు వచ్చే ముందే అభ్యర్థులు ఆన్ లైన్ లో వెబ్ ఆప్షన్ సెలెక్ట్ చేసుకోని రావాలని టీజీపీఎస్సీ సూచించింది. ఈ నెల 15 నుంచి 22 వరకు ఆన్ లైన్ లో వెబ్ ఆప్షన్ అవకాశం కల్పించనట్లు టీజీపీఎస్సీ ప్రకటనలో వెల్లడించింది. అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయిన అభ్యర్థులు, లేదా మిస్ అయిన సర్టిఫికెట్లు సబ్మిట్ చేసేందుకు ఏప్రిల్ 22న రిజర్వ్ డే గా సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగనుంది. ఆ తర్వాత ఎట్టిపరిస్థితుల్లో ఎవరిని అనుమతించే అవకాశం లేదని స్పష్టం చేసింది. డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ జైల్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ పోస్టులకు వెబ్ ఆప్షన్ సెలెక్ట్ చేసుకున్న అభ్యర్థులను మెడికల్ టెస్ట్ లకు పంపించనున్నట్లు తెలిపారు. ఒరిజినల్ డాంక్యూమెంట్స్ తో పాటు తీసుకురావాల్సిన పత్రాల వివరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను టీజీపీఎస్సీ వెబ్ సైట్ లో పొందుపరిచారు.

# మాజీ ఎమ్మెల్యే పట్ల కుల వివక్షత చూపిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ



**నమస్తే హైదరాబాద్ :** ఇటీవల వర్ధన్నపేట దళిత మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పట్ల కుల వివక్షత చూపి అవమానపరిచిన సంఘటనపై విచారణ జరిపి,కారకులైన అధికారులు,ఆలయ నిర్వాహకులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్,డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ వరంగల్ జిల్లా చైర్మన్ బిర్రు మహేందర్ మాదిగ డిమాండ్ చేశారు.బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్,డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ వరంగల్ జిల్లా చైర్మన్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడారు.ఈనెల 6 తేదీన శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కార్యక్రమానికి హాజరైన వర్ధన్నపేట స్థానికుడు,మాజీ శాసనసభ్యులు,ప్రస్తుత బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ను ఆలయంలో ఘోరంగా అవమానించిన కార్యక్రమ నిర్వాహకుల పై తక్షణమే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారి పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.మాజీ శాసనసభ్యుడు, ప్రస్తుత ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షునికే ఘోరమైన అవమానం జరిగితే సామాన్య దళిత హిందువులకు ఆలయాల్లో ఇంకెన్ని అవమానాలు జరుగుతాయో అర్థం కావడం లేదని వాపోయారు.తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల మండల కమిటీని ఎన్నుకున్నారు.

వర్ధన్నపేట మండల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మరిపట్ల అంజయ్య మాదిగ,వైస్ చైర్మన్లు తుమ్మల కుమార్,ఎర్ర సంతోష్ మాదిగ,జనగాం చంద్రమౌళి,ముత్యాల మల్లేష్ మాదిగ,తూల్ల అనిల్, చెన్న రాజు బిర్రు బిక్షపతి మాదిగ,తుమ్మల కుమారస్వామి (డీఎస్ఎస్ఎస్), చాడ కరుణాకర్ మాదిగ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు గోలి సుధాకర్ మాదిగ,ఐత యాకాంతం, మునిగాల రాములు,తుమ్మల కుమార్ మాదిగ,సినపెల్లి రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల అధికార ప్రతినిధి ముత్యాల సులేందర్,చింత రాజు,చింత మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## సీఎం సహాయ నిధి ద్వారా ఏడు లక్షలు ఎల్ఓసీ అందజేత



**నమస్తే హైదరాబాద్ :** నిరుపేద కుటుంబానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అండగా నిలిచారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ బట్టుపల్లి గ్రామానికి చెందిన జక్కుల సదానందం కుమారుడు జక్కుల చరణ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా ఆ విషయాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకురాగానే వారు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఏడు లక్షల రూపాయలు ఎల్ఓసీ ని బుధవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు.ఈ సందర్బంగా బాధితుడి తండ్రి సదానందం తమ కుమారుడు జక్కుల చరణ్ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 7 లక్షల రూపాయలు ఇప్పించినందుకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రవిచంద్ర,సీనియర్ నాయకులు బైరి లింగమూర్తి,మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,సమ్మెట్ట మహేందర్ గౌడ్,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహం పేరిట బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కొత్త డ్రామా

## పదేండ్లు అధికారంలో ఉండి ఎందుకు ఏర్పాటు చేయలేదో కవిత చెప్పాలి

## అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని కవిత మాట్లాడడం విడ్డూరం

## వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార బర్ల సహాదేవ్



**నమస్తే హైదరాబాద్ :** అసెంబ్లీలో మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విగ్రహం పేరిట కొత్త డ్రామాలకు తెరలేపుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార బర్ల సహాదేవ్ విమర్శించారు.బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సహదేవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పదేండ్లు అధికారం ఇస్తే అప్పుడు అసెంబ్లీలో పూలే విగ్రహం పెట్టాలన్న సోయి లేకపోయిందా అని ప్రశ్నించారు.అధికారం కోల్పోయామన్న అక్కసుతో ఎలాగైనా ప్రజా ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయాలని కల్వకుంట్ల కుటుంబం నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని ఆరోపించారు.బిఆర్ఎస్ పార్టీకి బీసీలపట్ల ప్రేమ ఉంటే అసెంబ్లీలో మీరు ఎందుకు పదేండ్లు అధికారంలో ఉండి పూలే విగ్రహం పెట్టలేకపోయారు, తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేకపోయారో యావత్ తెలంగాణ ప్రజానీకానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అధికారం లేకపోయే సరికి కల్వకుంట్ల కుటుంబం ఆగం ఆగం అవుతున్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణ ప్రజలను ఏదో ఒక రకంగా రెచ్చగొట్టాలనే తాపత్రయంతో బీసీ ప్రజల మనోభావాలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి ఆలోచన మీకు ఎందుకు రాలేదన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిభా పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కే దక్కిందన్నారు.ఊసరవెల్లిలా రంగులు మార్చినంత మాత్రాన ఈ తెలంగాణ పజానీకం మీరు చేసిన పాపాలు మర్చిపోదన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేసి 42 శాతం రిజర్వేషన్ పెంచి బిల్లును శాసన సభ,శాసన మండలిలో అమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అని మీరు గుర్తుంచుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర పరువును దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ స్కామ్ ద్వారా తీసిన ఘనత మీకే సొంతమని,నిజంగా మీకు బీసీలపై ప్రేమ ఉంటే మీ పదేండ్ల పాలనలో పూలే విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.

# అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయం

- దాన్యం కొనుగోలులో అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు
- రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**నమస్తే హైదరాబాద్ :** :అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.బుధవారం రాయపర్తి మండల కేంద్రంలోని పిఎసిఎస్,కొలన్ పల్లి గ్రామంలో ఎఫ్ఎసీఎస్,బురహాన్ పల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవితో కలిసి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వరంగల్ రైతు సంఘర్షణ సభలో రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రభుత్వం,ప్రభుత్వ మద్దతు సాధారణ రకానికి 2300,ఏ గ్రేడ్ రకానికి 2320 ధరతో పాటు సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇస్తుందని అని తెలిపారు.రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు,ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని,మిల్లర్లు కోత విధిస్తే తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు. వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా, అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు.రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,పిఏసీఎస్ చైర్మన్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్,మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నాయకులు బిల్లా సుదీర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి,మాచర్ల ప్రభాకర్,వనజా రాణి, నయిమ్,అధికారులు,మండల ముఖ్య నాయకులు, రైతులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఫెన్సింగ్ స్పోర్ట్స్ లో బ్రోజ్ మెడల్ సాధించిన క్రీడాకారిని శ్రీజ

## సన్మానించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**నమస్తే హైదరాబాద్ :** జాతీయ స్థాయి ఫెన్సింగ్ స్పోర్ట్స్ లో బ్రోజ్ మెడల్ సాధించిన క్రీడాకారిని శ్రీజ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సన్మానించారు.ఇటీవల జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నేషనల్,ఇంటర్నేషనల్ టోర్నమెంట్ లో ఫెన్సింగ్ స్పోర్ట్స్ లో బ్రోజ్ మెడల్ సాధించిన గొర్రె శ్రీజ ను హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాగరాజు మెడల్ అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు ఖేలో ఇండియా నేషనల్ లో బ్రోజ్ మెడల్ సాధించేందుకు కృషి చేసిన శ్రీజ తండ్రి గొర్రె కిరణ్,కోచ్ సురేష్ లను అభినందించి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ మంచి గుర్తింపును ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలియజేస్తూ క్రీడాకారిని శ్రీజ మరిన్ని పథకాలు సాధించి ఉన్నతస్థాయి వెళ్లాలని శ్రీజ ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ కోచ్ సురేష్,కృష్ణ,టి.ఎస్.ఏ ప్రభాకర్ రెడ్డి,సందీప్ కుమార్,జ్ఞానేంద్ర ఫౌండేషన్ పవన్ కుమార్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## సినిమా



## నాగ చైతన్యకు జోడీగా క్రేజీ హీరోయిన్..

అక్కినేని అందగాడు నాగ చైతన్య ఒకొక్క సినిమాకు వేరియేషన్స్ చూపిస్తూ విజయాలను అందుకుంటున్నారు. రీసెంట్ గా నాగ చైతన్య తండేల్ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. అంతకు ముందు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన లవ్ స్టోరీ సినిమాతో విజయాన్ని అందుకున్నాడు. ఆ సినిమా తర్వాత వరుసగా డిజాస్టర్స్ అందుకున్నాడు. ఇక చందు మొండేటి దర్శకత్వంలో వచ్చిన తండేల్ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఈ సినిమాలో తండేల్ రాజుగా అద్భుతంగా నటించి మెప్పించాడు. ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ఇప్పుడు నాగ చైతన్య నెక్స్ట్ సినిమా కోసం అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు.నాగ చైతన్య తన నెక్స్ట్ సినిమా కార్తీక్ దండు దర్శకత్వంలో చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాకు నాగచైతన్య 24 అని వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాలో తాజాగా హీరోయిన్ ను ఫిక్స్ చేశారని తెలుస్తుంది. నాగచైతన్య 24లో హీరోయిన్ గా మీనాక్షి చౌదరి ఫిక్స్ అయ్యిందని తెలుస్తుంది. ఇక మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. రీసెంట్ గా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది.లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాంలాంటి భారీ హిట్స్ అందుకుంది. యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల సినిమాల వరకు నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు ఈ చిన్నది నాగ చైతన్య సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ అందుకుంది తెలుస్తుంది. ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ 14న మొదలు కానుంది. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు..



## వేసవిలో పనస పండు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..?



పనస పండులో చక్కెరలతో పాటు కార్బోహైడ్రేట్లు, కాలరీలు అధికంగా ఉంటాయి. వేసవి కాలంలో శరీరం వేడిగా మారి పనితీరు మారుతుంది. ఈ సమయంలో అధిక కాలరీలు తీసుకుంటే శరీరంలో కొవ్వు నిల్వగా మారే అవకాశం ఉంటుంది. తద్వారా బరువు పెరిగే ప్రమాదం ఉంది. బరువు నియంత్రణలో ఉంచాలనుకునే వారికి ఇది ఇబ్బందిగా మారుతుంది.వేసవిలో శరీరం వేడిగా మారుతుంది. పనస పండు తిన్న తర్వాత కొందరికి జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా పచ్చి పనసకాయ లేదా ఎక్కువగా తీసుకుంటే విరేచనాలు, కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు రావొచ్చు. గరిష్ట వేడి వాతావరణంలో ఈ సమస్యలు తీవ్రంగా ఉంటాయి.

కొందరికి పనస తిన్న తర్వాత శరీరంపై దురద, వాపు, చర్మంపై చారలు రావడం, కొందరికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది పనసపై ఉండే సహజ రసాయనాలకు శరీరం అలెర్జీగా స్పందించినప్పుడు జరుగుతుంది. అలెర్జీకి గురయ్యే వారెవరైనా ఉంటే పనసను పూర్తిగా నివారించడం ఉత్తమం.పనస పండులో సహజంగా ఉండే చక్కెర మోతాదులు చాలా ఎక్కువ. ఇది రక్తంలో షుగర్ లెవెల్స్‌ను పెంచే అవకాశాన్ని కలిగిస్తుంది. మధుమేహం ఉన్నవారు పనస పండును తీసుకోవడం వల్ల గ్లూకోస్ స్థాయిలు వేగంగా పెరిగిపోవచ్చు. కనుక డయాబెటిక్ పేషెంట్లు దాన్ని డాక్టరు సలహాతో మాత్రమే తీసుకోవాలి.ఏదైనా ఆపరేషన్‌కు ముందు లేదా తర్వాత పనస పండును తినకూడదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో ఉండే పోషకాలు శరీరాన్ని వేడి చేసే విధంగా పనిచేస్తాయి. ఈ సమయంలో పనస తినడం వల్ల జీర్ణవ్యవస్థలో సమస్యలు, విరేచనాలు, కడుపు నొప్పి వంటి సమస్యలు రావొచ్చు.పనసలో పొటాషియం మోతాదు చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది సాధారణంగా ఆరోగ్యానికి మంచిదే. అయితే కిడ్నీ సంబంధిత సమస్యలున్నవారికి పొటాషియం ఎక్కువగా తీసుకోవడం ప్రమాదం కలిగిస్తుంది. ఇది శరీరంలోని మినరల్స్ సమతుల్యతను దెబ్బతీస్తుంది. కాబట్టి కిడ్నీ వ్యాధులు ఉన్న వారు పనస పండును పూర్తిగా నివారించాలి. పనస పండు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలున్నా.. వేసవిలో దీన్ని జాగ్రత్తగా మాత్రమే తీసుకోవాలి. మితంగా తీసుకుంటే ఇది మంచిదే కానీ.. ఎక్కువగా తింటే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఎండాకాలంలో శరీరానికి చలువ చేసే పండ్లు, కూరగాయలు, ద్రవాలు వంటి వాటికే ప్రాధాన్యత ఇవ్వడం ఉత్తమం. ఎటువంటి ఆహారాన్ని అయినా తినే ముందు అది ఆరోగ్యంపై చూపే ప్రభావాలను తెలుసుకొని తీసుకోవడం మంచిది.

## స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో భారత్ రికార్డు..



భారతదేశంలో గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 54 శాతం పెరిగాయి. ఈ వృద్ధి వరల్డ్ వాల్యూ చైన్‌లో భారతదేశానికి సంబంధించిన ఏకీకరణను ప్రతిబింబిస్తుందని, అలాగే భారీ ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని కేంద్ర మంత్రి వైష్ణవ్ తెలిపారు. భారతీయ ఎంఎస్ఎంఈలు ఇప్పుడు ప్రపంచంలో కీలకంగా మారుతున్నాయని వివరించారు. దేశీయ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ ఎగుమతుల పెరుగుదలకు ప్రధానంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎల్ఐ స్కీమ్ ప్రధానం కారణమని ఆయన పేర్కొన్నారు. పీఎల్ఐ స్కీమ్ వల్ల స్థానిక ఉత్పత్తిని గణనీయంగా పెరిగిందని వివరించారు. ముఖ్యంగా భారతదేశం దిగుమతి చేసుకున్న స్మార్ట్‌ఫోన్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడంలో సహాయపడింది. ప్రస్తుతం భారతదేశంలో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లలో దాదాపు 99 శాతం దేశీయంగా తయారవుతున్నాయని తెలిపారు. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ అంచనాలు 2025 ఆర్థిక సంవత్సరంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 20 బిలియన్ యూఎస్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. అయితే తుది సంఖ్య ఈ అంచనాను సులభంగా అధిగమించింది. దీన్ని బట్టి ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీలో భారతదేశ పాత్రను అర్థం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో యాపిల్ అగ్రస్థానంలో ఉంది. మొత్తం షిప్‌మెంట్‌లలో దాదాపు 70 శాతం వాటాతో అగ్రగామిగా ఉంది. ముఖ్యంగా తమిళనాడులోని ఫాక్స్‌కాన్ సౌకర్యం ఒక ప్రధాన ఎగుమతి కేంద్రంగా మారింది. భారతదేశం నుంచి ఎగుమతైన ఐఫోన్ షిప్‌మెంట్‌లలో దాదాపు సగం ఎగుమతులు ఫాక్స్‌కాన్ నుంచే ఎగుమతయ్యాయి. అలాగే ఈ ఎగుమతులు సంవత్సరానికి 40 శాతం వృద్ధిని నమోదు చేస్తుంది. అలాగే టాటా ఎలక్ట్రానిక్స్ కూడా స్మార్ట్‌ఫోన్ రంగంలో తన మార్క్‌ను చూపిస్తుంది. కర్ణాటకలోని విస్ట్రాన్ సౌకర్యంలో దాని వాటా, పెగాట్రాన్ తమిళనాడు యూనిట్‌లో 60 శాతం వాటా భారతదేశంలో ప్రధాన ఐఫోన్ తయారీదారుగా దాని స్థానాన్ని బలోపేతం చేసుకున్నాయి. అలాగే సుంకాల విషయంలో అమెరికా తీసుకున్న నిర్ణయం వలల్ భారతదేశం నుంచి ఐఫోన్‌ల ఎగుమతులు మరింత పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ప్రీతీ ప్లేయర్ సెంచరీ వెనుక ఇంత కథ ఉందా?



ప్రియాంష్ ఆర్య ఐపీఎల్ చరిత్రలో అన్ క్యాప్టెడ్ బ్యాట్స్‌మన్‌గా అత్యంత తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ప్రియాంష్ 39 బంతుల్లో సెంచరీ సాధించి, టోర్నమెంట్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన నాల్గవ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఈ సెంచరీ కారణంగానే ఆ జట్టు చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించింది. ప్రియాంష్ ఆర్య స్పిన్నర్లు నూర్ అహ్మద్, ఆర్ అశ్విన్‌లపై దాడి చేశాడు. ఒకానొక సమయంలో పంజాబ్ జట్టులో సగం మంది పెవిలియన్‌కు తిరిగి వచ్చారు. కానీ, ఆర్య అవతలి వైపు నుంచి నిరంతరం బౌలర్లపై దాడి చేస్తూనే ఉన్నాడు.ఆ తరువాత రుతురాజ్ తన అతిపెద్ద ఆయుధం పతిరణను తీసుకువచ్చాడు. కానీ, ప్రియాంష్ ఈ బ్యాట్స్‌మన్‌పై కూడా దాడి చేస్తూనే ఉన్నాడు. పతిరానాకు ఆర్య వరుసగా మూడు సిక్సర్లు బాది చివరికి తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. పతిరానా వేసిన ఓవర్లో ప్రియాంష్ మొత్తం 22 పరుగులు చేశాడు.

అడవిలో శిక్షణ ప్రియాంష్ ఆర్య..

ప్రియాంష్ ఆర్యకు సంజయ్ భరద్వాజ్ శిక్షణ ఇచ్చాడు. అతనికి శిక్షణ ఇవ్వడానికి, సంజయ్ భోపాల్ వెలుపల గురుకులం లాంటి శిబిరాన్ని ఏర్పాటు చేశాడు. నితీష్ రాణా, ఉన్ముక్త్ చంద్, కుల్వంత్ ఖేజ్రోలియా, ఇప్పుడు ప్రియాంష్ ఆర్య ఈ క్యాంపులో కోచింగ్ తీసుకుంటున్నాడు. ఇండియా టుడేతో సంజయ్ భరద్వాజ్ మాట్లాడుతూ, డీపీఎల్, ఐపీఎల్‌కు ముందు తాను భోపాల్‌లో ప్రాక్టీస్ చేసేవాడినని అన్నారు. ఆ సమయంలో నేను అకాడమీని నడుపుతున్నాను. ఇది నగరానికి 20 కి.మీ దూరంలో ఉన్న రతపాణి అడవిలో ఉంది. నేను దానిని ఒక గురుకులం లాగా చేశాను. శిక్షణా కేంద్రం దొరకడం చాలా కష్టమని, ఎందుకంటే ప్రజలు కూడా అక్కడికి చేరుకోలేరని సంజయ్ అన్నారు. ఎటువంటి సంకేతం లేదు. ప్రియాంష్ ఢిల్లీలోని కాలుష్యం, వేడిని వదిలి ఇక్కడ శిక్షణ పొందాడు' అని చెప్పుకొచ్చాడు.గౌతమ్ గంభీర్ మాజీ కోచ్ ఓ కీలక విషయాన్ని వెల్లడించాడు. అతను రోజుకు 12 గంటలు శిక్షణ పొందేవాడని చెప్పాడు. ఈ సమయంలో ప్రియాంష్ ఫోన్ వాడేందుకు అనుమతి లేదు. అతను ఫోన్‌ను ఒక గంట మాత్రమే వాడేవాడు. తన ఆహారం చాలా సింపుల్‌గా ఉంటుందని, స్టవ్ మీద వండిన ఆహారాన్ని మాత్రమే తింటాడని భరద్వాజ్ చెప్పుకొచ్చాడు. అతని ప్రాక్టీస్ ఉదయం 6:30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగేది. ఈ కాలంలో అతనికి విశ్రాంతి లభించలేదు. ప్రియాంష్ సెంచరీ చేయగానే, ఉదయం తనకు ఫోన్ చేశాడని భరద్వాజ్ తెలిపాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 10-04-25 (4).pmd 8 4/10/2025, 12:41 AM